www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -254 గురువారం 28 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం


2లో.





## పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా?

2లో.

మాగనూరు ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

- మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్
- స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమన్న హైకోర్టు
- అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపాటు
- వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపైనా ఆగ్రహం

## బిఆర్ఎస్ భూబాగోతాన్ని వెలికితీస్తాం


ధరణిని అడ్డంపెట్టుకొని వేలాది ఎకరాలు కబ్జా చేసిన గులాబీ నేతలు కాంగ్రెస్ పంచిన 26లక్షల ఎకరాల అసైన్డ్ భూముల లెక్కలు తీస్తున్నాం
ఎన్‌డిఎ కౌంట్‌డౌన్ ఆరంభమైంది
మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క


2లో.

## రిజర్వేషన్ కోసం హిందువంటే అనుమతించం

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- రిజర్వేషన్ కోసం హిందువంటే అనుమతించం

న్యూఢిల్లీ ,నవంబర్ 27 ప్రజావినికిడి:
మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. మిగతాది 2లో...



## నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్ 'గురుకుల బాట'


2లో.

గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, కాలేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్
గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శ
సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా
ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నట్లు వెల్లడి

## బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్ చెరువుల పరిరక్షణ మాదే

: హైకోర్టు కీలక వ్యాఖ్యలు
ఇప్పటి వరకు పలు చెరువులకు నోటిఫికేషన్లు జారీ చేశామన్న హెచ్ఎండీఏ
తదుపరి విచారణ డిసెంబర్ 30కి వాయిదా వేసిన హైకోర్టు



హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్‌లోని చెరువుల పర్యవేక్షణ బాధ్యత తమదేనని తెలంగాణ హైకోర్టు స్పషం చేసింది. నగరంలోని అన్ని చెరువుల పర్యవేక్షణ తమదేనని తెలిపింది. రామమ్మ చెరువు బఫర్ జోన్‌లో నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది.
మిగతాది 2లో...

## ఇథనాల్ ఆగింది



పరిశ్రమను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశం ప్రభుత్వానికి, సిఎంకు నివేదిక ఇచ్చిన కలెక్టర్
గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల పునఃసమీక్షకు సర్కార్ నిర్ణయం
ఆందోళన విరమించిన గ్రామస్థులు

2లో.

## త్వరలో వికలాంగులకు రూ.6వేల పెన్షన్


3లో.

## బిజెపి వైపు తెలంగాణ చూపు

ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు
మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు
రాజాసింగ్ భుజం తట్టిన ప్రధాని మోదీ


హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయి భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ వైపు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. బు ధవారం ఢిల్లీలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన భేటీ అనంతరం ప్రధానమంత్రి తన



ఎక్స్ వేదికగా ఫోటోలతో సహా ట్వీట్ చేశారు. గత బిఆర్ఎస్ దుష్టపాలన వల్ల కలిగిన భయాందోళనలో ఇంకా ప్రజలు అలాగే ఉన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో విసిగిపోయిన ప్రజలు బిజెపి పాలన కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీ వేగంగా బలపడుతోందన్న మోడీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని బిజెపి నేతలకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ స్వరం గట్టిగా వినిపిస్తూనే ఉందని, తమ పార్టీ నేతలు బిజెపి అజెండాను గ ట్టిగా వివరిస్తూనే ఉంటారని ప్రధాని తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

## 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు


2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## అదానీని అరెస్టు చేయాలి: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,నవంబర్ 27 ప్రజావినికిడి:




అమెరికాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత వ్యాపారవేత్త గౌతమ్ అదానీని అరెస్టు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం డిమాండు చేశారు. అదానీని కేంద్రం కాపాడుతోందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న చిన్న కేసులలోనే వేలాదిమంది పౌరులు దేశంలో అరెస్టు అవుతుంటే అదానీ ఎందుకు జైలుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. అవినీతి కేసులో అమెరికా అధికారులు కోర్టులో దాఖలు చేసిన అభియోగాలలో అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్(ఎఫ్‌సిపిఎ)ఉల్లంఘనలకు పాల్పడినట్లు గౌతమ్ అదానీ, ఆయన సోదరుని కుమారుడు సాగర్ అదానీలపై అభియోగాలు లేవని అదానీ గ్రూపు ప్రకటించిన కొన్ని గంటలకే రాహుల్ నుంచి ఈ డిమాండు రావడం గమనార్హం. గౌతమ్ అదానీ,సాగర్ అదానీలపై సెక్యూరిటీల మోసం జరిగినట్లు మాత్రమే అభియోగాలు దాఖలయ్యాయని, వాటికి శిక్షగా జరిమానాలు ఉంటాయని అదానీ గ్రూపు తెలిపిన విషయాన్ని రాహుల్ వద్ద విలేకరులు ప్రస్తావించగా తమపై నమోదైన ఆరోపణలను అదానీలు ఒప్పుకుంటారని మీరు భావిస్తున్నారా..మీరు ఏ లోకంలో ఉన్నారు అంటూ రాహుల్ ఎదురు ప్రశ్నించారు. కచ్చితంగా వారు ఆరోపణలను ఖండిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. గౌతమ్ అదానీని అరెస్టు చేయడమే ఇప్పుడు జరగాల్సిన కర్తవ్యమని ఆయన అన్నారు. తేలికపాటి ఆరోపణలకే ఇక్కడ వేలాదిమంది అరెస్టు అవుతున్నారని, ఆ బడా వ్యక్తులపై(అదానీలు) వేలాది కోట్ల రూపాయల అవినీతికి సంబంధించి అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయని రాహుల్ చెప్పారు. ఆయన జైలులో ఉండాలి..ఆయనను ప్రభుత్వం కాపాడుతోంది అంటూ రాహుల్ ఆరోపించారు.

## గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం

న్యూఢిల్లీ, నవంబర్ 27 ప్రజావినికిడి: అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు

**హైదరాబాద్** నవంబర్ 27 ప్రజావినికిడి:



రాష్ట్రంలో ఈ ఏడాది పాటు అనేక వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అనానరు. బుధవారం గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు సదస్సులో వివరించడం జరుగుతుందన్నారు. గురువారం మహబూబ్‌నగర్‌లో భారీ ఎత్తున వ్యవసాయ ప్రదర్శన ఉందన్నారు. మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాల వారీగా ఆయా ఇంచార్జ్ మంత్రులు ఈ కార్యక్రమాలను తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహబూబ్‌నగర్ రైతు సదస్సు పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 12 నెలల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిందన్నారు. ఇప్పటికే సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో వరంగల్‌లో, వేములవాడలో భారీ బహిరంగ సభలు నిర్వహించి విజయోత్సవాలను జరిపామన్నారు. 30న మహబూబ్‌నగర్‌లో పెద్ద ఎత్తున రైతు పండుగ నిర్వహిస్తున్నామని, ఈ రైతు ఉత్సవం గతంలో ఎవరు చేయలేనంత పెద్ద ఎత్తున జరగాలన్నారు. న భూతో న భవిష్యతి అన్నట్టుగా భారీ బహిరంగ సభ నిర్వహించి రైతులకు, వ్యవసాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు ప్రతి గ్రామంలో రైతులను మహబూబ్‌నగర్ తరలించాలని సూచించారు. అక్కడ జరిగే రైతు ఉత్సవాల్లో మన పెద్దలు చెప్పే కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా చూడాలని సూచించారు.

# ఇథనాల్ ఆగింది



దిలావర్‌పూర్: నవంబర్ 27 ప్రజావినికిడి:
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించిం ది. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు, షరతులు, స్థానికుల ఆందోళనపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌కు ని వేదిక ఇచ్చారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గ త ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమై న చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే పరిశ్రమ అనుమతులను రద్దు చే యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా సమాచా రం. తాజాగా ప్రభుత్వ సూచనల మేరకు ఇథనా ల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దిలావర్‌పూర్ మండల కేం ద్రంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రెండవ రోజు రాస్తారోకో నిర్వహించారు. ఉదయం నుం డి దిలావర్‌పూర్,గుండంపెల్లి గ్రామంలోకి అధిక సంఖ్యలో పోలీసులు చేరుకొని రైతులను, ప్రజలను అరెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.దీంతో ఆగ్రహించిన గ్రామ ప్రజలు పోలీసులకు ఎదురు తిరిగి గ్రామం నుండి వెళ్లాలని ఎదురు తిరిగారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని ఆకతాయిలు రాళ్లు రువ్వడంతో పోలీసులు అక్కడ నుండి దూరంగా వెళ్లిపోయారు. పలువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఆగ్రహించిన రెండు గ్రామాల ప్రజలు దిలావర్‌పూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేసే వరకు రోడ్డుపైనే కూర్చుంటామని పురుగుల మందు డబ్బలతో రాస్తారోకోలో పాల్గొన్నారు. ఫ్యాక్టరీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రెండు రోజులుగా జాతీయ రహదారిపై రాస్తారోకోలు చేసినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. పచ్చని పంట పొలాల్లో ఫ్యాక్టరీని నిర్మించడం వలన రైతులు అనేక విధాలుగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్యాక్టరీ రద్దు చేయాలని, లేనిపక్షంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఫ్యాక్టరీ రద్దు చేయాలని నాలుగు గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు, మహిళలు రాస్తారోకోలో పాల్గొని ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకో చేస్తున్న రైతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చర్చలకు రావాలని పిలవడంతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. కలెక్టర్‌తో జరిపిన చర్చలు ఫలించాయి. రెండు రోజులుగా జాతీయ రహదారిని దిగ్బంధిచి నిరసన తెలుపుతున్న విషయాన్ని సిఎంఓ ఆఫీస్‌కు నివేదిక అందించామని, ఇథనాల్ ఫ్యాక్టరీ తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు పుకార్లను నమ్మవద్దని, ఎవరైనా అసత్యాలను ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ఎస్‌పి జానకి షర్మిల దిలావర్‌పూర్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న రైతుల వద్దకు వచ్చి కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను రైతులకు వివరిస్తూ ఎవరూ ఆందోళన చెందవద్దని, ఫ్యాక్టరీని తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. ఈ ప్రకటనతో గ్రామస్థులు బాణసంచా పేలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ధర్నా, రాస్తారోకో సైతం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు

## ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించిన బైడెన్

న్యూఢిల్లీ, నవంబర్ 27 ప్రజావినికిడి:
ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విషయంలో కీలకమైన పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణపై అంగీకారం కుదుర్చుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో ప్రకటించారు. 'ఇదొక శు భవార్త. నేను ఇజ్రాయెల్, లెబనాన్ నాయకులతో మాట్లాడాను. టెల్‌అవీవ్-హెజ్‌బొల్లాల మధ్య ఉత్కంఠభరిత పరిస్థితులకు ముగింపు చేకూర్చేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను వారు సమర్థించారు. ఇది ఒక మంచి అడుగు" అని బైడెన్ తెలిపారు.ఇక ఈ పరిణామంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందిస్తూ, ఈ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది లెబనాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. "మేము ఒప్పందానికి కట్టుబడి ఉంటాం. కానీ ఉల్లంఘనల జరిగితే తగిన ప్రతిస్పందన ఇస్తాం. విజయం సాధించే వరకు మేము ఏకంగా పోరాటం కొనసాగిస్తాం" అని నెతన్యాహు స్పష్టం చేశారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సీరియల్ కిల్లర్ అరెస్టు

హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించి వరుస హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు.వల్సాద్ ఎస్పీ డాక్టర్ కరణ్‌రాజ్ సింగ్ వాఘేలా నిందితుడి వివరాలను వెల్లడించారు. భోలో కరమ్‌వీర్ జాట్ అనే ఈ నిందితుడు హర్యానాకు చెందినవాడిగా గుర్తించారు.
గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో అనేక నేరాలకు పాల్పడ్డ అతను ఇటీవల రైల్వేలో సీరియల్ కిల్లర్‌గా మారాడు. 35 రోజుల వ్యవధిలో ఐదు రాష్ట్రాల్లో ఐదు హత్యలు చేసి పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్నాడు.కరమ్‌వీర్ సాధారణంగా రైళ్లలోని లాస్ట్ భోగీలో ఉండే వికలాంగుల కంపార్ట్‌మెంట్‌లో ఎక్కుతాడు. అక్కడ ప్రయాణికులపై అత్యాచారాలు, హత్యలు, దోపిడీలకు పాల్పడుతుంటారని పోలీసులు తెలిపారు. గత ఆదివారం సికింద్రాబాద్‌లోని ఓ రైలులో వికలాంగుల పెట్టెలో ఒక మహిళ మృతదేహం కనబడింది. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. వల్సాద్ పోలీసులు అందించిన సమాచారంతో సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులు నిందితుడి గురించి కీలక ఆధారాలను సేకరించారు. వల్సాద్ పోలీసులు అరెస్టు చేసిన కరమ్‌వీర్‌ను విచారించగా, సికింద్రాబాద్ హత్యను తానే చేసినట్టు ఒప్పుకున్నాడు. ఈ ఘటనలు దేశంలోని రైల్వే భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. సీరియల్ కిల్లర్ కేవలం 35 రోజుల్లో ఐదు హత్యలు చేయడం తీవ్ర ఆందోళన కలిగించింది.

## పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా?

### మాగనూరు ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమని పేర్కొన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. అధికారులు నిద్రపోతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో మూడుసార్లు భోజనం కలుషితమైతే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్న న్యాయస్థానం.. ప్రభుత్వం ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకోవడం లేదని మండిపడింది. హైకోర్టు ప్రశ్నలపై స్పందించిన ప్రభుత్వ న్యాయవాది వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆయన స్పందనపైనా న్యాయస్థానం మండిపడింది. వివరాల సేకరణకు వారం రోజులు ఎందుకని ప్రశ్నించింది. ఆదేశాలు ఇస్తే కానీ పనిచేయరా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## రిజర్వేషన్ కోసం హిందువంటే అనుమతించం

(మొదటి పేజి తరువాయి)

ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

## బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్ చెరువుల పరిరక్షణ మాదే

(మొదటి పేజి తరువాయి)

మరోవైపు, హెచ్‌ఎండీఏ పరిధిలో 3,532 చెరువులు ఉన్నాయని గత జులైలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలిపింది. వాటికి బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని హైకోర్టు ఆదేశించింది.ఈరోజు రామమ్మ చెరువు బఫర్ జోన్‌పై విచారణ సందర్భంగా హెచ్‌ఎండీఏ కమిషనర్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటి వరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేశామని, 530 చెరువులకు తుది నోటిఫికేషన్లు జారీ అయ్యాయని తెలిపారు. తదుపరి విచారణను డిసెంబర్ 30కి వాయిదా వేసింది. ఆ లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## బిఆర్ఎస్ భూబాగోతాన్ని వెలికితీస్తాం

హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
: కాంగ్రెస్ హయాంలో పంచిన 26 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల వివరా లు సేకరిస్తున్నామని, ధరణి వచ్చిన తర్వాత గత ప్ర భుత్వంలో వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాం తం అయ్యాయని వాటి గురించి ప్రస్తుతం ఆరాతీస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. వాటిని తిరిగి అర్హులైన పేదలకు పంచుతామని ఆయ న పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పాత్ర నిర్మాణాత్మకంగా ఉండాలని ఆయన సూ చించారు. ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం కూడా ఉం డాలన్నదే తమ ప్రభుత్వం అభిమతమని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందని, బిజెపి డౌన్ ట్రెండ్ స్టార్ట్ అయ్యిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తాము బిఆర్ఎస్ ఎ మ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి రావాలని ప్రోత్సహించడం లేదని, వారు అక్కడ ఇమడలేక గ్రూపులుగా మారి ఆ పార్టీని వీడుతున్నారని, కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబా ద్ అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించామని త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు ఉంటాయని ఆ యన పేర్కొన్నారు.బుధవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా పలు విషయాలను వెల్లడించారు. కేరళలో, జార?ండ్‌లలో మం చి మెజారిటీతో గెలిచామని మహారాష్ట్రలో కూడా పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కేరళ వయనాడ్లో అత్యధిక మెజారిటీతో ప్రియాంక గాంధీ గెలిచారని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూ డాలని అనుకుంటున్నామని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని త్వరలో దీనికి సంబంధించి సిఎం రేవంత్, పిసిసి అధ్యక్షుడు భేటీ అవుతారని ఆయన చెప్పారు. ప్రతినెల ఆర్టీసికి రూ.400 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గ్యాస్ రూ.500లకే ఇస్తున్నామని ఆయన తెలిపారు. రైతు భరోసాపై కసరత్తు జరుగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా త్వరలో విధి, విధానాలు ప్రిపేర్ అవుతున్నాయన్నారు.

## నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్ 'గురుకుల బాట'

హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు.గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేదన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు.విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు

# ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

**సాహస జల క్రీడల కోసం**

**అభివృద్ధికి అడుగులు**

**34 జలవనరుల్లో స్పీడ్, హౌస్‌బోట్లు**

**ఏర్పాటుకు చర్యలు**



హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి: తెలంగాణ రాష్ట్రంలోని నదుల బ్యాక్‌వాటర్లు, రిజర్వాయర్లు, చెరువులను సాహస జల క్రీడల కోసం ఆకర్షణీయమైన వేదికలుగా మారుస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రకటించింది. ఈ లక్ష్యంతో, 34 జలవనరులను బోటు షికారు సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో (పీపీపీ) ఈ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. మొదటగా, హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, సోమశిలలోని కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లలో సరికొత్త బోటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రదేశాల్లో టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాత, ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. డిసెంబరు 4నుంచి స్పీడ్ బోట్లు, ఇతర సాహస జలక్రీడలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా జలపర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు, పలు జిల్లాల్లో వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు టూరిజం సంస్థ జలవనరులను ఎంపిక చేసింది. హుస్సేన్‌సాగర్, సోమశిల, కరీంనగర్ లోయర్‌మానేరు డ్యాం, రామప్ప చెరువు, లకారం, మధిర చెరువులు, నాగార్జునసాగర్‌లో కృష్ణా నది (హౌస్‌బోట్), బుద్ధవనం వద్ద కృష్ణా నది (హౌస్‌బోట్), గోదావరిఖని వద్ద గోదావరి నది, మహబూబ్‌నగర్, సిద్దిపేట కోమటిచెరువు, భద్రకాళి చెరువు, కోటిపల్లి రిజర్వాయర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్, కడెం రిజర్వాయర్ వంటి వివిధ జలాశయాలను జాబితాలో చేర్చారు. ఈ ప్రదేశాల్లో స్పీడ్ బోట్లు, డీలక్స్ బోట్లు, హౌస్‌బోట్లు, అలాగే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందించే ప్రణాళికలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో మధిర వద్ద జలక్రీడలతో పాటు కాటేజీలు, రెస్టారెంట్లు, పిల్లలు ఆడుకునే పరికరాల ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. సంగారెడ్డి జిల్లా సింగూరు రిజర్వాయర్‌లో 25-30 మంది ప్రయాణించేలా డీలక్స్ బోట్లు, కాటేజీలు, కెఫెటేరియా, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఖమ్మం జిల్లాలో జమలాపురం చెరువు వద్ద కూడా పర్యాటకుల సౌకర్యాల కోసం టెండర్లు పిలిచారు. 20, 40 సీట్లతో బోట్లు, కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు ఏర్పాటు చేశారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి: ఎంపీడీవో



అనంతగిరి నవంబర్ 27 ప్రజావినికిడి:
ఖానాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిమండల ఎంపీడీవో సుష్మ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వినియోగించే కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ధారించిన తేమశాత ప్రకారం రైతులు అమ్మకం చేయాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్మకం చేసి బోనస్ పొందాలని అన్నారు వరి ధాన్యాన్ని చివరి వరకు కొనుగోలు చేస్తుందన్నారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. తూకం వేసిన బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు. కొనుగోలు సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలన్నారు. నిరవాకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే రైతులు ధాన్యం నిక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లాలో విషాదం


# గురుకుల విద్యార్థి ఆత్మహత్య





మదనపురం నవంబర్ 27 ప్రజావినికిడి: : వనపర్తి జిల్లాలో ఈరోజు విషాదం చోటుచేసుకుంది స్థానికులకు తెలిసిన వివరాలు మదనపురం మండలం గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ప్రవీణ్ కోన్నూరు గ్రామవాసిగా గుర్తించారు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు విద్యార్థి ఆత్మహత్య గల కారణాలపై వివరాలు సేకరించారు ఆత్మహత్య పై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఖమ్మం జిల్లాలో వృద్ధ దంపతుల దారుణ హత్య!



ఖమ్మం, నవంబర్ 27 జర్నలిస్టు జర్నీ న్యూస్ :
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రంలో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. నిద్రిస్తున్న ఇద్దరినీ దిండుతో మోది హత్య చేసినట్లు భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఎర్ర వెంకటరమణ (68), కృష్ణకుమారి (62) అనే దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులిద్దరినీ మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారు. బుధవారం మధ్యాహ్నం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి తెలిసింది. ఇంట్లో దంపతులు ఇద్దరే ఉండటాన్ని అదునుగా భావించిన దుండగులు బంగారు నగలు, నగదు కోసమే హత్య చేసి ఉంటారని తొలుత భావించారు. కాగా హత్య అనంతరం ఇంట్లో బంగారం, నగదు ఎక్కడివి అక్కడే ఉండటంతో ఇవి పక్కా ప్రణాళికతో జరిగిన హత్యలుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. వెంకట రమణకు పెరాలసిస్ ఉండటంతో కాస్త ఆదరవు కోసం ఇంట్లోని ఒక గదిని గుర్తు తెలియని వ్యక్తులకు కిరాయికి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా దంపతుల హత్య అనంతరం వారు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఇటు క్లూస్ టీం బృందం కూడా పరిశీలన జరుపుతోంది. కాగా ఇంటి సమీప ప్రాంతంలోనే కారం పొడి డబ్బాతో పాటు శీతల పానీయాల బాటిల్స్ లభించడంతో అనుమానంతో వాటిని సేకరించారు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ఇంటి చుట్టూ కారం పొడి చల్లినట్లు ఆనవాళ్లు కనిపించాయి. అయితే వృద్ధులైన ఆ ఇద్దరిని హతమార్చాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంట్లో విలువైన వస్తువులు తస్కరణకు గురికాకపోవడంతో దీని వెనుక ఆ దంపతుల బంధువుల హస్తం ఏమైనా ఉంటుందేమో అన్న కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. ఏదిఏమైనా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో వృద్ధ దంపతుల హత్యల ఉదంతం కలకలం రేపుతోంది.

# మణికొండలో అగ్నిప్రమాదం..

**గృహప్రవేశ దీపం కిందపడి ఫ్లాట్‌లో చెలరేగిన మంటలు!**



హైదరాబాద్, నవంబర్ 27 ప్రజావినికిడి: హైదరాబాద్ నగరంలో వరుస అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం మధ్యాహ్నం జీడిమెట్లలోని ఫ్యాబ్స్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా.. దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం ధాటికి మంటలు ఆకాశానికి ఎగబాకాయి. వీటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఎట్టకేలకు అదే రోజు అర్ధరాత్రి సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఇంకా కళ్లముందు మెదులుతుండగానే మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో మరో అగ్నిప్రమాదం జరిగింది. మణికొండ, రామంతపూర్‌లోని ఈఐపీఎల్ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో మూడురోజుల క్రితం గృహప్రవేశం జరిగింది. సంతోష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కలశం వెలిగించి.. అంతా నిద్రపోయారు. అక్కడ వెలిగించిన దీపం బుధవారం తెల్లవారు జామున కిందపడింది. దీంతో మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గమనించిన సంతోష్ కుటుంబం ఇంట్లో గ్యాస్ స్టౌవ్‌ను ఆఫ్ చేసి, వెంటనే కిందకు పరుగులు తీశారు. అపార్ట్‌మెంట్ వాసులు కూడా భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. మంటలు ధాటికి ఇంట్లో ఉన్న ఇంటీరియర్ డిజైనర్ పూర్తిగా కాలిపోయింది. గృహప్రవేశం చేసిన రెండు రోజులకే అగ్నిప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బుధవారం తెల్లవారు జామున 3.30 సమయంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. మంటల తాకిడికి పార్కింగ్‌లో ఉన్న మరో ఎనిమిది బైకులు దగ్ధమయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# ఒవైసీ నిర్మాణాల్ని రేవంత్ రెడ్డి ఎందుకు కూల్చడం లేదు?

**మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్**



హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్లను కూల్చేస్తున్నాడని, కానీ కాంగ్రెస్ ఉన్నత వర్గం, వారి బీఆర్ఎస్ మిత్రపక్షం, ఒవైసీ సోదరుల విశాలమైన అక్రమ నిర్మాణాలను, రాజభవనాల వంటి ఫాంహౌస్‌లను మాత్రం కూల్చడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ, రహదారుల పేరుతో ఫార్మా కంపెనీల పేరుతో భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ నిర్వాసితులకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూసీ ప్రక్షాళన చేపట్టినా దానిని పూర్తి చేసేది మాత్రం తమ బీజేపీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. అయితే మూసీ ప్రక్షాళన కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కులగణన నివేదిక రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో వరుస ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తోందన్నారు. హర్యానా, మహారాష్ట్రలో బీజేపీ సర్వేలకు భిన్నంగా విజయం సాధించిందన్నారు. ఝూర?ండ్, జమ్ము కశ్మీర్‌లలో తమకు ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాలలో 50 సీట్లు కూడా గెలవలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి డిమోలిషన్ మ్యాన్ అని, అంటే కూల్చివేతల మనిషి అని బూర నర్సయ్య గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ పరిస్థితి పెనం నుంచి పొయ్యి మీద పడినట్లయిందని వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలలో గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి... ప్రజలను మోసం చేసిందన్నారు.

# సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు నిర్మాణాలు వద్దు: హైడ్రా కమిషనర్



హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
ఈదులకుంటను సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈరోజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాదాపూర్‌లోని ఈదులకుంట చెరువును ఆయన పరిశీలించారు. ఖానామెట్ గ్రామంలో 6.5 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు శిఖాన్ని పూడ్చేసి కొంతమంది బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువులోకి నీరు వచ్చే నాలాను బిల్డర్లు దారి మళ్లించినట్లు గుర్తించారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అనుమతులు తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ గుర్తించారు. అక్రమంగా తీసుకున్న అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తించారు. ఈ క్రమంలో అక్కడ సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# త్వరలో వికలాంగులకు రూ.6వేల పెన్షన్



వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తినేని, ఉమెన్‌కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

హైదరాబాద్ నవంబర్ 27 ప్రజావినికిడి:
రాష్ట్రంలో వికలాంగులకు ప్రకటించిన రూ.6 వేల పింఛన్‌ను వీలైనంత త్వరగా అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీ తక్క అన్నారు. అలాగే త్వరలోనే వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను సైతం భర్తీ చేస్తామని ప్రకటించారు. వికలాంగుల సమస్య లు పరిష్కరించాడినికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గచ్చిబౌలి స్టేడియంలో వికలాంగుల క్రీడోత్సావాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా బుధవారం ఘనంగా ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ పట్నం మ హేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ, ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని వికలాంగులకు పండుగ రోజు మాదిరిగా ఘనంగా జరుపుకుందామని అన్నారు. ఏదో ఒక రకమైన వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మ స్థైర్యంతో, బలమైన సంకల్పంతో వికలాంగుల క్రీడల్లో ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించడం నిజంగా చారిత్రిక అంశమని కొనియాడారు. వరంగల్ బిడ్డ జీవన్ జీ దీప్తి పారా ఒలింపిక్ క్రీడలలో కాంస్య పథకం సాధించి దేశం గర్వించేలా చేసిందని మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆమెకు కోటి రూపాయలు నగదు, 500 గజాల స్థలం ఇచ్చామని, గ్రూపు 2 ఉద్యోగం కూడా త్వరలోనే ఇస్తామని మంత్రి సీతక్క చెప్పారు.

## జానంపేట శ్రీ భవానీ మాత ఆలయం
# గోపుర నిర్మాణానికి భారీ విరాళం..

కీ.శే.ఆకుల రాఘవేందర్ జ్ఞాపకార్థం 6 లక్షల రూపాయల విరాళం..


విరాళం దాతలు ఆకుల అరుణ, ఆకుల వెంకటేశం దంపతులు..

అమ్మవారు ఆశించారు... వెంకటేశం దంపతులు పాటించారు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో శ్రీ భవాని మాత ఆలయ నిర్మాణం జరుగుతున్న శుభ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస మెడికల్ షాప్ యజమాని ఆకుల వెంకటేశం తన ధర్మపత్ని ఆకుల అరుణతో కలిసి వారి కుమారుడు రాఘవేందర్ జ్ఞాపకార్థం శ్రీ భవాని మాత ఆలయ రాజగోపుర నిర్మాణానికి 6 లక్షల రూపాయల భారీ అందించారు. అచంచలమైన భక్తి విశ్వాసం కలిగిన ఆ దంపతుల భారీ విరాళానికి సంతోషించి నా ఆలయ అభివృద్ధి కమిటీ,కాలనీవాసులు సంతోషం వ్యక్తపరుస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు కలకాలం ఉండి,ఇంకా అనేకమైన భగవనుత్ గ్రహ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ నరేందర్,కౌన్సిలర్ బచ్చలి నరసింహ, గజ్జల వినోద్,మంగ శ్రీశైలం,పిట్టల మల్లేష్, దేశమొని రాజు, కృష్ణయ్య,జంగయ్య, మల్లేష్, శేఖర్,మణి, పాల్గోన్నారు.?

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు,
## జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహ మహోత్సవంలో
# పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్): శంషాబాద్ లోని జి ఎం ఆర్ ఎరినాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహ మహోత్సవం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.ఈ వివాహా వేడుకల్లో సీ ఎం రేవంత్ రెడ్డిని శ్రీవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమానికి పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత బుడ్డా లింగం గౌడ్ తనయుడు,స్థానిక కార్పొరేటర్ బుడ్డా విజయ శేఖర్ గౌడ్ సోదరులు బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని చింతల్ చంద్ర నగర్ లోని వారి నివాసంలో జరిగిన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని బుడ్డా గౌరీశంకర్ గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం బుడ్డా గౌరీశంకర్ గౌడ్ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,ఎమ్మెల్సీశంభీపూర్ రాజు , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## నిర్మాణం లో ఉన్న భవనం వద్ద
# కార్మికుడు మృతి...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కొంపల్లి లో నిర్మాణం లో ఉన్న భవనం వద్ద పని చేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు సిమెంట్ ఇటుక మీద పడి నాయుడు(45) అనే శ్రీకాకుళం చెందిన వ్యక్తి మృతి.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా పెట్ బషీరాబాద్ పోలీసులు.



## భీమగౌని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో
# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి18వ మహా పడిపూజ

ప్రజావినికిడి,(పెద్ద అంబర్ పేట) మున్సిపాలిటీ కుత్బుల్లాపూర్ గ్రామంలో భీమగౌని ఆంజనేయులు గౌడ్ గురు స్వామి18వ, మహా పడిపూజ భీమగౌని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో భజన మండలి పాటలతో అయ్యప్ప స్వామి ఆట పాటలతో పడిపూజ ఘనంగా నిర్వహించామని అయ్యప్ప స్వామి దీవెనలు మా కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఆ స్వామిని వేడుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్



రెడ్డి అభిషేక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి,అబ్దుల్లాపూర్ మెట్టు మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,మండల జడ్పిటిసి మాజీ బింగి దేవదాస్ గౌడ్,ఈసీ శేఖర్ గౌడ్ మామ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, తురుకయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. పండు గుల జయశ్రీ రాజు పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,టి ఎస్ సి ఏ బి వైస్ చైర్మన్ అంబర్పేట మున్సిపాలిటీ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వార్డ్ మెంబర్స్ బంధుమిత్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు
# యువత,విద్యార్థి లోకం ఆలోచించాలి..







### ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
భగత్ సింగ్ మేనల్లుడు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాంధీనగర్,జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి షాపూర్ నగర్ విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వంతంగా చదివి ఆలోచించే గుణం కలిగివుండెవారని అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాదానాలు రాబట్టేవారని అందుకే తన జీవితంలో ఎవరు చెయ్యని సాహసాన్ని చేసి ఈ దేశ స్వాతంత్రం కోసం ఆశువులు బాసారని అన్నారు.తన చుట్టు ఉన్న సమాజాన్ని చూస్తూ అప్పటికే ఉన్న మత, కుల,లింగం లాంటివి మనుషులను విభజించటానికే ఉపయోగపడుతున్నాయని అలాంటి విభజన ఉండొద్దు అంటే ఈ దేశంలో అందరూ సమానులే అనేభావన తీసుకురావాలని ఆనాడే 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు ముక్యంగా యువత,మహిళలు కులం,మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాలని,శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరాడని అన్నారు.అంతే కాకుండా ఈ దేశ సంపద కొంత మంది చేతిలో కేంద్రికృతం కాకుండా అందరికి చెందాలని దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించవచ్చు అని అన్నారు.భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని,చదివిన చదువును ఆచరణలో చూపాడు కాబట్టే అయినా ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా,చైతన్యం అందిస్తునె ఉన్నారని కావున భగత్ సింగ్ గురించి మాట్లాడాలని అప్పుడే ప్రజాస్వామ్యంను బతికించుకోగల్గుతామని అన్నారు.కావున యువత విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని అన్నారు. భగత్ సింగ్ ఆనాడే మతం పేరుతో జరిగిన దోపిడీని,దౌర్జన్యాలను వ్యతిరేకించాడని,నేడు భగత్ సింగ్ బతికి ఉంటే మత రాజకీయాలను వ్యతిరేకించేవారని అన్నారు.ఈ సందర్బంగా గాంధీనగర్ లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలకగా, జగతగిరిగుట్ట,భగత్ సింగ్ మార్గ్లో సిపిఐ నాయకులు,విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు స్వాగతం పలికారు.సంఘమిత్ర ,పటేల్,ఫ్రీడమ్,నాగార్జున,సాధన,బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలా పై నృత్య ప్రదర్శన చెయ్యగా,పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు.ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య,జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,భాస్కర్ బృందం,వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు.ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యదర్శి నేత్రుత్వం వహించగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్,జనవిజ్ఞాన వేదిక నాయకులు వరప్రసాద్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం,మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి,మండల కార్యదర్శులు శ్రీనివాస్,కృష్ణ, సత్యప్రచారక్ మోహన్ బైరాగి,డాక్టర్ రోష్ని,డాక్టర్ సోము మర్ల, డాక్టర్ జతిన్,రచయిత దీవికుమార్,సహాయ కార్యదర్శి దుర్గయ్య,కార్యవర్గ సభ్యులు సధనంద్,రాములు,సీ. వెంకటేష్,సహాదేవ్రెడ్డి,కే.వెంకటేష్,నర్సింహారెడ్డి,రాంరెడ్డి, బాలరాజ్, రమేష్, , దావీద్, వానం, సామెల్,రవి,నాగప్ప, సాయిలు, ఇమమ్బాలాజీ, కనకయ్యలుపాల్గొన్నరు.కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు సంతోష్ వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు.

## డిసెంబర్ 7,8 తేదీలలో జరుగు సిపిఎం జిల్లా
# మహాసభలను జయప్రదం చేయండి...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో జరుగు ప్రారంభ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు.
బుధవారం షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 7,8 తేదీలలో కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో సిపిఎం 3వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 7న ప్రారంభ సభ జరుగుతుందని ఈ సభకు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.7,8 తేదీలలో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని పాలక పార్టీలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అన్నారు.ఈ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిజి నరసింహారావు పాలడుగు భాస్కర్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సత్యం లు పాల్గొంటారని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో జరిగే జిల్లా మహాసభలకు సాయం సహకారాలు అందించి పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు పసుల అంజయ్య రావుల స్వాతి,కే కరుణాకర్ ఈ దేవదానం, మరియు కే.శీను, కనకయ్య యాదవ రెడ్డి,సద్దాం నవీన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

## తిరుపతన్న బెయిల్ పిటిషన్ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా



న్యూఢిల్లీ,నవంబర్ 27 ప్రజావినికిడి: తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తరుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే... దాన్ని వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది. అలాగే తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేస్తూ.. ఈ కేసును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంను ఆశ్రయించారు.

# పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు

## నాటి ప్రభుత్వంలో ఠంఛన్ వచ్చేది.. కాంగ్రెస్ హయాంలో 20 దాటినా రాని పరిస్థితి

## ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 27 ప్రజావినికిడి: మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో పింఛన్ వృద్ధులు రోడ్డెక్కి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో నెలనెలా సక్రమంగా పింఛన్ వచ్చేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చినంక పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోయారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీసుల్లో ఇచ్చేవారని.. నవంబర్ 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండురోజుల్లోనే వచ్చేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వృద్ధులు శాంతించారు. తెలంగాణాలో పింఛన్ల కోసం కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని ఎవరు అనుకున్నారు.. టంచన్‌గా అకౌంట్లో పడే పడే పైసలు ఆగిపోతాయని ఎవరునుకున్నారు? అన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లాక్షా యాభై వేల కోట్లు వెదజల్లి.. కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని అనుకున్నారన్నారు. మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరు ఊహించారని.. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు..? మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

# ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

## నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?

## కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, నవంబర్ 27 ప్రజావినికిడి: ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్కత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

## రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్


## స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై సమీక్ష



అమరావతి, నవంబర్ 27 ప్రజావినికిడి: స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

## నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబర్ 27 ప్రజావినికిడి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.

## రఘురామ చిత్రహింసల కేసులో...

# విజయపాల్ కు 14 రోజుల రిమాండ్

## కస్టడీలో రఘురామను చిత్రహింసలు పెట్టారంటూ విజయపాల్ పై ఆరోపణలు



అమరావతి,నవంబర్ 27 ప్రజావినికిడి: ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ విశ్రాంత ఏఎస్పీ విజయపాల్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విజయపాల్ ను నిన్న ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణ అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు.ఆయనను గుంటూరు తరలించి, కోర్టులో హాజరుపరిచారు. విజయపాల్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. దీని వెనుక కుట్రదారులు ఎవరో తేలాలంటే విజయపాల్ ను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో, న్యాయస్థానం విజయపాల్ కు రెండు వారాల రిమాండ్ విధించింది.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తాం. నిధులు ఇవ్వండి

## ప్రధాని మంత్రి మోదీతో ఏపీ డిప్యూటీ సీఎం



న్యూ ఢిల్లీ నవంబర్ 27 ప్రజావినికిడి: దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం గాలికొదిలేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి తెలియచేశారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులను వరుసగా కలిసి రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దల ముందు ఉంచిన పవన్ నేడు ప్రధానితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర విజన్ ను ప్రధాని ఎదుట ఉంచారు.ఆంధ్రప్రదేశ్ లోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరాలను మోడీకి తెలిపారు. ఖర్చు చేసిన నిధుల వల్ల పూర్తయిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా చేశారని పేర్కొన్నారు.

# కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్



దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తెదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్.. పెళ్లి గురించి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.

# నా కేరీర్‌లో ఎక్కువ కష్టపడింది వర్షం సినిమాకే : త్రిష



తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని చెప్పుకోచ్చింది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గోన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది. దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకోచ్చింది. వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.

## హన్సిక "శ్రీ గాంధారి"ని తెలుగులో రిలీజ్ చేస్తున్న రాజు నాయక్

ప్రస్తుతం హారర్ జానర్ సినిమాలకి ఆదరణ ఎలా ఉంటుందో తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ హన్సిక లీడ్ రోల్ లో చేస్తున్న చిత్రమే 'శ్రీ గాంధారి. మసాలా పిక్స్ బ్యానర్‌పై ఆర్ కన్నన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. ఇక ఈ చిత్రాన్ని సరస్వతి డెవలపర్స్‌తో కలిసి లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాజు నాయక్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు.. ఈ మూవీని వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) సమర్పిస్తున్నారు.

ఈ చిత్రంలో హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్‌గా పనిచేసే యువతిగా హన్సిక ఈ చిత్రంలో నటించారు. ఆమె 'గంధర్వ కోట' పురాతన స్మారకానికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి ఈ కోటలో ఎన్నో రహస్యాలుంటాయి. ఆ రహస్యాల్ని ఎలా బయటకు తీసుకు వచ్చారు? అన్నది కథ.శ్రీ గాంధారి కథను తొల్కప్పియన్, స్క్రీన్ ప్లేని ధనంజయన్ అందించారు. ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా బాల సుబ్రమణియన్, మ్యూజిక్ కంపోజర్‌గా ఎల్వీ గణేష్ ముత్తు, ఎడిటర్‌గా జిజింత్ర, సిల్వా స్టంట్ డైరెక్టర్‌గా పని చేశారు. మిస్టరీ, సస్పెన్స్, హారర్, థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'శ్రీ గాంధారి' చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రాజు నాయక్ సన్నాహాలు చేస్తున్నారు.




### డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్...

# నయన దంపతులపై దావా



లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ. 10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది.కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది.



# ఈ క్రిస్మస్ మాదే : హీరో నితిన్

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. రాబిన్ హుడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా డిసెంబర్ లో విడుదల కానుంది. ఇప్పటికే నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వచ్చిన భీష్మ మూవీ సూపర్ హిట్ అవ్వడంతో.. రాబిన్ హుడ్ పై అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ మంచి రెస్పాన్స్ అందుకుంది. కంప్లీట్ యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ గా ఉండబోతున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది. రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ సింగిల్ కూడా అందరినీ ఆకట్టుకుంది. విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేశాయి. దీంతో సినిమా నుంచి మరిన్ని అప్డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు సినీ ప్రియులు. అయితే ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా మేకర్స్ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల సహా మూవీ టీమ్ కు చెందిన పలువురు హాజరయ్యారు. పలు విషయాలను పంచుకున్నారు. మీడియాతో చిట్ చాట్ కూడా నిర్వహించారు. ఆ సమయంలో శ్రీలీలతో కలిసి యాక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు నితిన్. ఇప్పటికే నితిన్, శ్రీలీల ఎక్స్ ట్రా ఆర్డినరీ మూవీ కోసం స్క్రీన్ షేర్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి రాబిన్ హుడ్ తో సందడి చేయనున్నారు. ఈ సినిమాతో శ్రీలీల, నాది హిట్ జోడీ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు నితిన్. తన కెరీర్ లో ఇదే అత్యంత భారీ బడ్జెట్ మూవీ అని చెప్పారు. క్రిస్మస్ మాదేనని, మంచి హిట్ కొడుతామని నితిన్ చెప్పారు. దర్శకుడు దీంతో ఆయన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ కొట్టేయ్ అన్న అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నిజానికి నితిన్.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. వరుస చిత్రాలు చేస్తున్నా.. కలిసి రావడం లేదు. ఇప్పుడు రాబిన్ హుడ్ తో కమ్ బ్యాక్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇక రాబిన్ హుడ్ మూవీ విషయానికొస్తే.. నితిన్, శ్రీలీలతోపాటు రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. మరి క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20వ తేదీన విడుదల కానున్న రాబిన్ హుడ్ ఎలా ఉంటుందో చూడాలి.

# మరో స్టార్ హీరోకి జోడీగా శ్రీలీల

పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్‌తో కలిసి కిస్సిక్ ఐటెం సాంగ్‌కి డాన్స్ చేసిన ముద్దుగుమ్మ శ్రీలీల ప్రస్తుతం దేశం మొత్తం ఊపేస్తోంది. రెండు రోజుల్లోనే ఏకంగా 50 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకున్న కిస్సిక్ పాటతో శ్రీలీల ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మారి పోయింది. ప్రస్తుతం శ్రీలీల టాలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. కోలీవుడ్‌లో తాజాగా ఈమె కొత్త సినిమాకు కమిట్ అయింది. ఇటీవల విడుదల అయిన అమరన్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా నిలిచిన శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర దర్శకత్వంలో ఒక భారీ సినిమా రూపొందబోతున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆ సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. టాక్ ఏంటంటే? శివ కార్తికేయన్ 'అమరన్' సినిమాతో ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరాడు. నాలుగో వారంలోనూ సినిమా భారీ వసూళ్లు సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో శివ కార్తికేయన్ క్రేజ్ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. తమిళనాట స్టార్ హీరోల సరసన నిలిచిన శివ కార్తికేయన్ ప్రస్తుతం మురుగదాస్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యిందని సమాచారం

అందుతోంది.

వచ్చే ఏడాదిలో సుధా కొంగర దర్శకత్వంలో ఒక ఛారిత్రాత్మక నేపథ్యంలోని సినిమాను శివ కార్తికేయన్ చేయబోతున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేయడం జరిగిందని తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో వచ్చిన శ్రీలీల కాస్త బ్రేక్ తీసుకుంది. పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా మళ్లీ పుంజుకుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న సినిమాల్లో శ్రీలీలకు ఛాన్స్ దక్కింది. ఇప్పుడు అమరన్ స్టార్‌తో శ్రీలీలకు ఛాన్స్ దక్కడంతో ఆమె స్థాయి మరింతగా పెరిగినట్లు అయింది. ముందు ముందు ఈ అమ్మడు మరిన్ని టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ ఏడాది కాస్త జోరు తగ్గించిన శ్రీలీల వచ్చే ఏడాది అర డజను సినిమాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయట. ప్రస్తుతం శ్రీలీలకు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఈ అమ్మడు కమిట్ కాకుండా తక్కువ సినిమాలను మాత్రమే చేస్తుంది. ఒక వైపు చదువుకుంటూ మరో వైపు సినిమాలు చేస్తోందట. చదువు కోసం ఇటీవల కొన్ని సినిమా ఆఫర్లను తిరస్కరించిందనే వార్తలు వచ్చాయి. మొత్తానికి శ్రీలీల జోరు వచ్చే ఏడాది ఓ రేంజ్‌లో ఉండబోతుంది అనేందుకు సాక్ష్యంగా కిస్సిక్ పాట ఉండబోతుందని ఆమె ఫ్యాన్స్‌తో పాటు సినీ వర్గాల వారు, విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613